

# జగనాసుర వధ

## ఎందుకు?

పులిటీ కష్టాల నుంచి నవ్యాంధ్ర పురుడు పోసుకొని పదేళ్లయింది. హైదరాబాద్‌తో కూడిన ఉమ్మడి రాష్ట్రంలో లభించే ప్రగతి అవకాశాలను కోల్పోయి భవిష్యత్ పట్ల తీవ్రమైన అభద్రతతో నవ్యాంధ్ర ప్రజలు తమ నూతన పయనాన్ని ప్రారంభించి నారా చంద్రబాబునాయుడుని 2014 ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా ఎన్నుకున్నారు. తమ భవిష్యత్తుకు భరోసా ఆయనే ఇవ్వగలరని ఆ తీర్పునిచ్చారు. ప్రజల నమ్మకానికి అనుగుణంగా నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు పలు కార్యక్రమాలు చేపట్టారు. ముందుచూపునకు మారుపేరైన చంద్రబాబు ప్రపంచస్థాయి రాజధాని అమరావతి నిర్మాణానికి పునాదులు వేశారు. రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం నిర్మాణాన్ని పరుగులు పెట్టించారు. సాగునీటి రంగంపై భారీగా పెట్టుబడులు పెట్టారు. అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు నడుం బిగించారు. గత సుదీర్ఘ అనుభవంతో సంక్షేమం, అభివృద్ధిల సమన్వయంతో సుపరిపాలనకు శ్రీకారం చుట్టారు. రాష్ట్రానికి పెట్టుబడులు వెల్లువలా వచ్చాయి. రాష్ట్ర విభజనతో ప్రజల్లో గూడు కట్టుకున్న అభద్రత తొలగిపోయి భవిష్యత్తు పట్ల గట్టి నమ్మకం ఏర్పడింది.

గత ఐదేళ్లుగా రాష్ట్రంలో సాగుతున్న దుష్ట పాలనతో నవ్యాంధ్ర విధ్వంసానికి గురైంది. రాష్ట్ర పునర్నిర్మాణం జరగాలంటే జగనాసుర వధ అనివార్యం. అందుకు ముహూర్తం మే 13. ఆలోచించండి. చేయి చేయి కలిపి కదం తొక్కండి.

*ఇక మిగిలింది 17 రోజులే!*





# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



**Voice of the leader**

ఏడేళ్ల ఓ క్రైస్ పాలిస్తున్నారు. అరాచక పాలనతో ప్రజలను అణిచి వేస్తున్నారు. ప్రజలను ఇబ్బందులు పెట్టడమే జగన్ పని. రాష్ట్రంలో [illegible] పెట్టారు. అందరు కరవు కాటకాలతోంది. ఐదేళ్లపాటు ప్రజల ఆకలి బాధలు పెట్టారు. రూ.10 ఇచ్చి, రూ.100 దోచేశారు. నేను ఎక్కువ పెట్టుబడులు తెచ్చాను. జగన్ ఏక్క గంజాయి, డ్రగ్స్, జే బ్రాండ్ పెట్టారు. ఉద్యోగం కావాలా? డ్రగ్స్ కావాలో మీరే తేల్చుకోండి. [illegible] రాష్ట్రం నష్టపోతుంది. రాష్ట్రాన్ని కాపాడాలనే పెద్దల స్ఫూర్తితో పనిచేస్తున్నా. - నారా చంద్రబాబునాయుడు

జగన్ మళ్లీరాదని నమ్మకం కలిగితేనే పరిశ్రమల రాక! - లోకేష్ **3**

ఐప్యాక్ సూచనలతో జగన్ డ్రామాలాడుతున్నారు - వర్ల రామయ్య **8**

భూములు కాజేసేందుకే భూ 'భక్ష' పథకం: దేవినేని **9**

# జగన్మోసం 2.0 నేడే విడుదల



"ఇంతన్నాడంతన్నాడే గంగరాజు.. హెచ్చన్నడు బుచ్చన్నాడే గంగరాజు" అంటూ -తప్పు చేసి నప్పు కూడు చిత్రంలో ఓ పాటుంటుంది. పాట సారాంశాన్ని ప్రజల కోణంలో చూస్తే -2019 ఎన్నికల సమయంలో వైసీపీ నేత జగన్మోహన్ రెడ్డి విడుదల చేసిన మేనిఫెస్టోకి అర్ధంపడుతుంది. జగన్ హామీలు.. అమలు వైఫల్యాలు.. ఐదేళ్ల పాలనలో నగ్నంగా ప్రదర్శించిన సందర్భంపనకు ఓ పేరు పెడితే.. అది -జగన్మోసం 1.0. ఇచ్చిన హామీలు అచ్చంగా నెరవేర్చానంటూ పచ్చపచ్చి గోబెల్స్ ప్రచారం సాగించిన జగన్ -నేడు జగన్మోసానికి సీక్వెల్ విడుదల చేస్తున్నారు. అదే -జగన్మోసం 2.0. అనాటి మేనిఫెస్టోని బైబిల్, భగవద్గీత, ఖురాన్‌తో సమానమైన పవిత్ర గ్రంథంగా ప్రకటించుకుని.. హామీల ఉల్లంఘనలకు పాల్పడి మేనిఫెస్టోని పరువు తీసిన జగన్.. జగన్మోసం 2.0లో ఎంతటి మోసాలకు ఒడిగట్టబోతున్నారన్న ఆసక్తి సర్వత్రా జనిస్తోంది. **2**

నేడు ఆత్మకూరు, కోవూరులో

## చంద్రబాబు ప్రజాగళం సభలు

అమరావతి(చైతన్యరథం): టీడీపీ అధినేత చంద్రబాబు శనివారం నెల్లూరు జిల్లా ఆత్మకూరు, కోవూరు నియోజక వర్గాల్లో జరిగే ప్రజాగళం సభల్లో పాల్గొం టారు. చంద్రబాబు హైదరాబాద్ నుండి మధ్యాహ్నం 1.25 గంటలకు హెలికాప్టర్ లో బయలుదేరి ఆత్మకూరు చేరుకుంటారు. 3.30నుండి సాయంత్రం 5గంటల వరకు ఆత్మకూరులోని నెల్లూరుపాళెం బ్రాంచిరోడ్ జంక్షన్ వద్ద జరిగే బహిరంగసభలో పాల్గొని హెలికాప్టర్‌లో కోవూరు నియోజక వర్గం బుచ్చిరెడ్డిపాళెం చేరుకుంటారు. సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 7.30 వరకు బుచ్చిరెడ్డిపాళెం మార్కెట్ సెంటర్ లో జరిగే బహిరంగ సభలో పాల్గొంటారు. బుచ్చిరెడ్డిపాళెంలోని కేబీఆర్ ఫంక్షన్ హాలులో రాత్రికి బస చేస్తారు.




100 శాతం వీవీప్యాట్ స్లిప్‌ల లెక్కింపు కుదరదు
పిటిషన్లను కొట్టేసిన సుప్రీంకోర్టు **17**

రెండో విడత పోలింగ్ ప్రశాంతం
- 61 శాతం ఓటింగ్
- త్రిపురలో అత్యధికంగా 77.53 శాతం... యూపీలో అత్యల్పంగా 52.74 శాతం **17**

టీ - 20ల్లో రికార్డ్ ఛేజింగ్
- 262 పరుగుల లక్ష్యాన్ని 18.3 ఓవర్లలో ఛేదించిన పంజాబ్ **15**

ఒకటేరాదు రెండురాదు
ముప్పైఏళ్లుల మూడు సభలుగా
జనం మాదు పగలుగొట్టి
సిద్ధమంటు ప్యాయనాళ్ళు!!

కులంలేదు మెదంలేదు
జనంపెట్టు ఎన్నోరేజుదు!
జగమెరిగిన రోడ్డెక్కితే
జతకుమీద బట్టోంకుదు!!

పగబట్టిన జలగన్ను
అంధ్రజగన్ను సర్వదనెంచి
పొసేలాను జడిపించగ
మరోసారి జనితాంచి!!

ప్రజలను పూర్తి చెప్పు కూల్చి
దోరాణ్ణమే జిర్దలగొట్టి
బయటెట్టుదు బందిలుగా
విడ్డుంపన్న యుద్ధానికి?

-ఉవాజేకు

# అధికారంలోకి రాగానే
# అమరావతి పనులు మొదలెడతాం

- అబద్ధాల్లో జగన్ బ్యాచ్ దిట్టలు
- నేను చేసిన సంక్షేమంలో 10 శాతమైనా గెలిచినోళ్లు చేశారా?
- మంగళగిరి ఎన్నికల ప్రచారంలో యువనేత లోకేష్ **3**



## హత్యా రాజకీయాలకు ఏపీలో స్థానం లేదు
- మోరంపూడి రచ్చబండలో లోకేష్

- వివరాలు 5 పేజీలో..

ఐటీ కంపెనీలు తెస్తా..
## యువత కలలు నెరవేరుస్తా!
- అహర్నిశలు కష్టపడతా... ప్రతిహామీని నిలబెట్టుకుంటా
- అధికారంలో రాగానే వైసీపీ బాధిత దళితులకు న్యాయం

- వివరాలు 6 పేజీలో..

చెల్లెలి దుస్తులపై విమర్శలు చేసేస్థాయికి
## దిగజారిన జగన్
- వైసీపీ మరోసారి గెలిస్తే రాష్ట్రంలో మహిళలకు రక్షణ ఉండదు
- వాకోపం పిఠాపురంలో 40 మంది ఎర్రచందనం స్మగ్లర్లను దింపారట
- రాజోలు నియోజకవర్గంలో వారాహి విజయభేరి సభలో పవన్



- వివరాలు 4 పేజీలో..

జగన్ పాలనలో అధోగతిలో రాష్ట్రం
అభివృద్ధి కావాలంటే
## ఎన్డీఏని గెలిపించాలి
- నెల్లూరు స్వర్ణాంధ్ర సాకార సభలో బాలకృష్ణ **7**

ఎన్నికల్లో గెలవలేమని
వైసీపీ దిగజారుడు రాజకీయాలు
పవనేశ్వరి పరువుకు భంగం కలిగేలా ప్రచారం చేస్తున్న పేక్ ఆడియోపై సీఈఓకు టీడీపీ ఫిర్యాదు **8**

వివేకా హత్యకేసులో జగన్ బుకాయింపులు
- కడపలో [illegible] **4**

బాబును గెలిపించుకుని బాగుపడదాం **10**
- ఎన్నారై టీడీపీ ప్రచారోద్యమం
- ప్రవాస వాహనాలను ప్రారంభించిన ఎన్నారై టీడీపీ అధ్యక్షుడు వేమూరి రవి

ఏ రాష్ట్రంలోనూ లేని ల్యాండ్ టైటిలింగ్ చట్టం మన రాష్ట్రంలోనే ఎందుకు **19**
మన భూములకు రక్షణ ఉండాలంటే చంద్రబాబును తిరిగి సీఎం చేసుకోవాలి

## జగన్ పాలనలో అధోగతిలో రాష్ట్రం

# అభివృద్ధి కావాలంటే ఎన్డీఏని గెలిపించాలి

### - నెల్లూరు, కందుకూరు స్వర్ణాంధ్ర సాకార సభల్లో బాలకృష్ణ

నెల్లూరు: నా ఎస్సీలు, నా ఎస్టీలు అంటూనే... ఆ వర్గాలను జగన్‌రెడ్డి దారుణంగా అణిచివేశారని టీడీపీ అగ్రనాయకుడు, హిందూపూర్ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ మండిపడ్డారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నెల్లూరు, కందుకూరుల్లో శుక్రవారం జరిగిన స్వర్ణాంధ్ర సాకార సభల్లో బాలకృష్ణ మాట్లాడుతూ వైసీపీ నా ఎస్సీలు, నా ఎస్టీలు, నా బీసీలు, నా మైనార్టీలు అంటారు.. వైసీపీ నేతలు ఎస్సీలను దారుణంగా చంపి డోర్ డెలివరీలు చేస్తున్నా చర్యలు తీసుకోవని జగన్‌పై విరుచుకుపడ్డారు. బలహీనుల కోసం టీడీపీ అమలు చేసిన అనేక సంక్షేమ పథకాలను జగన్ రద్దు చేశాడని మండిపడ్డారు. అప్పులు, రైతు ఆత్మహత్యల్లో రాష్ట్రాన్ని దేశంలోనే మొదటి స్థానంలోకి తీసుకెళ్లారన్నారు. రూ.1600 కోట్లతో రాష్ట్రమంతా సిద్ధం.. సిద్ధం.. అని హోర్డింగులు పెట్టుకున్నారు, దేనికి సిద్ధం కావాలని బాలకృష్ణ ప్రశ్నించారు. జాబ్ క్యాలెండర్లకు పాతరేసి కొత్త ఉద్యోగాలు ఇవ్వకపోగా, పరిశ్రమలని తరిమేసి ఉన్న ఉద్యోగాలని కూడా పీకేశారని మండిపడ్డారు. కరెంట్, ఆర్టీసీ ఇసుక ఛార్జీలు పెంచేశారని, నిత్యావసర ధరలు భరించలేనంతగా ఆకాశాన్నంటుతున్నాయన్నారు. పోలవరం ప్రాజెక్టును గోదావరిలో ముంచేశారంటూ మండిపడ్డారు. వైసీపీ నేత విజయసాయి రెడ్డి వైజాగ్‌లో యథేచ్ఛగా భూములు కబ్జా చేశారని, జగన్‌రెడ్డి.. రుషికొండను తొలిచి కోట్లతో ప్యాలెస్ కట్టించుకున్నారని విమర్శించారు. వైజాగ్‌ను నాశనం చేసిన విజయసాయి ఇప్పుడు నెల్లూరు వచ్చారన్నారు. ఇక్కడి మంత్రి కాకాణి కాకమ్మ కబుర్లు చెబుతుంటారు. ఆయన కళ్లు పడితే భూముల్ని కబ్జాలే. అభివృద్ధి కావాలా? అరాచకాలు కావాలా..స్వర్ణయుగం కావాలా? రాతియుగం కావాలా.. సుపరిపాలన కావాలా? రాక్షస పాలన కావాలా.. దీనికి రాష్ట్రం కావాలా అని ప్రజలను బాలకృష్ణ ప్రశ్నించారు. అభివృద్ధి కావాలంటే ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించాలని పిలుపు ఇచ్చారు.












# బాబును గెలిపించుకుని బాగుపడదాం

- యువతను చైతన్యం చేసేందుకు ఎన్ఆర్ఐ టీడీపీ ప్రచారోద్యమం
- 'ఎన్‌రైజ్ ఏపీ క్యాంపెయిన్' ప్రారంభం
- 175 నియోజకవర్గాల్లోనూ ప్రచారం
- ప్రచార వాహనాలను ప్రారంభించిన ఎన్ఆర్ఐ టీడీపీ అధ్యక్షుడు వేమూరి రవి




అమరావతి(చైతన్యరథం): ఐదేళ్ల వైసీపీ పాలనలో అన్ని విధాలా అధోగతిపాలైన రాష్ట్రాన్ని తిరిగి అభివృద్ధి బాట పట్టించాలంటే చంద్రబాబును తిరిగి ముఖ్యమంత్రిని చేసుకోవాలంటూ, యువ ఓటర్లలో చైతన్యం తీసుకొచ్చేందుకు తెలుగుదేశం పార్టీ ఎన్ఆర్ఐ విభాగం సరికొత్త విధానంలో ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టింది. శుక్రవారం మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయం నుంచి "ఎన్ రైజ్ ఏపీ క్యాంపెయిన్" పేరుతో 25 ఎన్నికల ప్రచార వాహనాలను ఎన్ఆర్ఐ టీడీపీ విభాగం అధ్యక్షుడు వేమూరు రవి జెండా ఊపి ప్రారంభించారు. మొత్తం 4 రీజియన్లలో 25 లోక్‌సభ స్థానాల వారీగా 175 నియోజకవర్గాల్లో ఎన్ రైజ్ ఏపీ క్యాంపెయిన్ నిర్వహించనున్నారు. రాష్ట్రంలోని నిరుద్యోగులకు లక్ష ఉద్యోగాల వాగ్దానంతో యువతను మేలుకొలుపనున్నారు. నియోజకవర్గ ఎన్ఆర్ఐ విభాగం టీడీపీ, ఎమ్మెల్యే అభ్యర్థులతో సమన్వయం చేసుకొని ప్రతి నియోజకవర్గంలో ఒక రోజు టీడీపీ ఎన్ఆర్ఐ సభ్యులు ప్రచారం చేయనున్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం ఎంత వెనుకబడిపోయిందో, రాష్ట్ర ప్రజలు ఏమి కోల్పోయారో, యువత జీవితాలు బుగ్గిపాలు అవడానికి కారణమెవరో ఎన్ రైజ్ ఏపీ క్యాంపెయిన్ ద్వారా ప్రజలకు వివరించనున్నారు. ప్రస్తుతం రాష్ట్రం ఉన్న పరిస్థితుల్లో చంద్రబాబు నాయుడు తిరిగి అధికారంలోకి రావడం ఎంత అవసరమనే విషయంపై ప్రజల్లో అవగాహన తీసుకురానున్నారు. దారి తప్పిన రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టాలంటే చంద్రబాబుతోనే సాధ్యమని వివరించనున్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగులకు వారి అర్హతలను బట్టి సంబంధించిన కోర్సుల్లో కోచింగ్ ఇచ్చి దేశ, విదేశాల్లో లక్ష ఉద్యోగాలు కల్పిస్తామని యువతకు హామీ ఇవ్వనున్నారు. అధోగతిపాలైన మన రాష్ట్రాన్ని బాగు చేసుకునేందుకు ఓటు అనే ఆయుధాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకునేలా చైతన్యం తేవడం ఎన్ రైజ్ ఏపీ క్యాంపెయిన్ ముఖ్య ఉద్దేశం.

ఈ కార్యక్రమంలో రాధా కృష్ణ(ఎన్ఆర్ఐ టీడీపీ ప్రెసిడెంట్, గల్ఫ్), టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి బుచ్చి రాంప్రసాద్, జానూరి శేషు బాబు (యుఎస్ఏ), కోడూరు వెంకట్ (కువైట్), మగులూరి భాను ప్రకాష్ (యుఎస్ఏ), కొల్లి అశోక్ (యుఎస్ఏ), వెంకట రామ కిషోర్ (ఆస్ట్రేలియా), నన్నపనేని మురళీధర్ (యుఎస్ఏ), ఒలేటి దివాకర్ (కువైట్), తుమ్మల శ్రీనివాస్ (యుఎస్ఏ), మొవ్వపాటి శివ (యుఎస్ఏ), వెంకట రామ ప్రసాద్ (ఆస్ట్రేలియా), వెంకట చైతన్య (యుఎస్ఏ), సాదినేని శ్రీధర్ (యుఎస్ఏ), వర్షిణి గుప్త (యుకే) తదితరులు పాల్గొన్నారు.







# కొడాలి నాని, బుగ్గన నామినేషన్లపై వివాదం

## తప్పుడు సమాచారం ఇచ్చారని టీడీపీ ఫిర్యాదు - సాయంత్రం వరకు పెండింగ్‌లోనే - ఎట్టకేలకు ఆమోదించిన ఆర్వోలు

అమరావతి: గుడివాడ, డోన్ వైసీపీ అభ్యర్థుల నామినేషన్లపై తీవ్ర ఉత్కంఠ అనంతరం ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు నామినేషన్లను ఆమోదించారు. కృష్ణా జిల్లా గుడివాడ అసెంబ్లీ వైసీపీ అభ్యర్థి, మాజీ మంత్రి కొడాలి నాని నామినేషన్‌పై వివాదం ఏర్పడింది. అఫిడవిట్ లో నాని తప్పుడు సమాచారం అందించారని రిటర్నింగ్ అధికారికి టీడీపీ నేతలు ఫిర్యాదు చేశారు. మున్సిపల్ కార్యాలయాన్ని కొడాలి నాని క్యాంపు కార్యాలయంగా వినియోగించుకున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. భవనాన్ని అద్దెకి ఇచ్చినట్లు మున్సిపల్ అధికారులు పేర్కొన్న పత్రాలను ఫిర్యాదుకు జత చేశారు. ఏ ప్రభుత్వ కార్యాలయాన్ని కూడా తాను వినియోగించలేదని అఫిడవిట్ లో నాని పేర్కొన్నారని చెప్పారు. అఫిడవిట్ లో తప్పుడు సమాచారం ఇచ్చిన నాని నామినేషన్ ను తిరస్కరించాలని కోరారు. ఈ నేపథ్యంలో నాని నామినేషన్‌ను రిటర్నింగ్ అధికారి సాయంత్రం వరకు పెండింగ్‌లో ఉంచటంతో ఉత్కంఠ నెలకొంది. చివరికి, నామినేషన్‌ను ఆమోదించినట్లు ఆర్వో ప్రకటించారు.

నంద్యాల జిల్లా డోన్ వైకాపా అభ్యర్థి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ఎన్నికల అఫిడవిట్‌పై టీడీపీ అభ్యర్థి కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి తరఫు న్యాయవాది అభ్యంతరం తెలిపారు. ఆస్తుల వివరాలు పూర్తిగా వెల్లడించలేదని, నామినేషన్ పత్రంలో కొన్ని కాలమ్స్ భర్తీ చేయలేదని ఫిర్యాదు చేశారు. కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి అభ్యంతరం నేపథ్యంలో, బుగ్గన నామినేషన్ ను డోన్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి పెండింగ్ లో ఉంచారు. సాయంత్రంలోపు ఆస్తుల వివరాలు సమర్పించాలని బుగ్గన న్యాయవాదిని ఆర్వో కోరారు. అయితే, దీనిపై కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా నామినేషన్ అప్పటివరకు పెండింగ్ లో ఉంచాల్సిన అవసరం ఏంటని, ఆర్వో దానిపై నిర్ణయం తీసుకోవాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్వో తీరును తప్పుబట్టిన కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి ఈ విషయాన్ని కేంద్ర ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లారు. బుగ్గన నామినేషన్ పై నిర్ణయం తీసుకోకుండా అధికారులు జాప్యం చేస్తున్నారంటూ ఈసీకి ఫిర్యాదు చేశారు. బుగ్గన నామినేషన్‌పై ఉత్కంఠ తర్వాత అనంతరం సాయంత్రానికి ఆర్వో ఆమోదించారు.

**పెందుర్తి వైసీపీ అభ్యర్థికి 29 వరకు గడువు**

అనకాపల్లి జిల్లా పెందుర్తి వైసీపీ అభ్యర్థి అదీప్ రాజ్ దాఖలు చేసిన అఫిడవిట్ పై కూడా జనసేన అభ్యర్థి పంచకర్ల రమేష్ అభ్యంతరం తెలిపారు. ఎన్నికల అఫిడవిట్ లో కేసుల వివరాలు పొందుపరచలేదని ఫిర్యాదు చేశారు. దీంతో అదీప్ రాజ్ నామినేషన్ ను ఎన్నికల రిటర్నింగ్ అధికారి పెండింగ్ లో ఉంచారు. ఈ నెల 29 లోపు వివరణ ఇవ్వాలంటూ అదీప్ రాజ్‌కు ఆర్వో సమయం ఇచ్చారు.

**ఆమంచికి సోమవారం వరకు గడువు**

చీరాలలో కాంగ్రెస్ అభ్యర్థి ఆమంచి కృష్ణమోహన్ నామినేషన్‌ను రిటర్నింగ్ అధికారి పెండింగ్‌లో ఉంచారు. రూ.4.63 కోట్ల విద్యుత్ బకాయిలు చెల్లించలేదని ఆమంచిపై ఆర్వోకు నాగార్జునరెడ్డి అనే వ్యక్తి ఫిర్యాదు చేశారు. ఆమంచి నామినేషన్ పత్రాల్లో కొన్ని ముఖ్యమైన పత్రాలు లేకపోవడంతో పెండింగ్‌లో పెట్టారని ఆరోపణ చెప్పారు. సోమవారంలోగా సరైన పత్రాలు సమర్పించాలని ఆమంచికి ఆర్వో గడువు ఇచ్చారు.

**బొల్లాపై ఫిర్యాదు**

పల్నాడు జిల్లా వినుకొండలో వైసీపీ అభ్యర్థి బొల్లా బ్రహ్మనాయుడు అఫిడవిట్‌పైనా ఫిర్యాదులు వచ్చాయి. గత ఎన్నికల సందర్భంగా దాఖలు చేసిన అఫిడవిట్‌లో డిగ్రీ చదువుతున్నట్లు బొల్లా పేర్కొన్నారు. ఈ సారి అఫిడవిట్‌లో విద్యా అర్హతలేమి పేర్కొన్నారు. దీనిపై వినుకొండ ఆర్వోకి న్యాయవాది మర్రి, స్వతంత్ర అభ్యర్థి చిరంజీవి నాయక్ ఫిర్యాదు చేశారు.

చైతన్యరథం

పుణ్యభూమి నా దేశం నమో నమామి

## సంపాదకీయం

### బీసీ వెన్నులో జగన్ బాకు

# ప్రజాస్వామ్యం గెలవాలి!

దేశ చరిత్రలో 2024లో జరిగే ఎన్నికలు ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తును నిర్దేశించబోతున్న అత్యంత కీలకమైనవి. కూటమికి, వైకాపాకు జీవన్మరణ సమస్య. అలాంటి ఎన్నికలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించలేకపోతే ప్రజాస్వామ్య అంతిమ యాత్రకు ఎన్నికల సంఘం తమవంతు సహకారం అందించినట్టు అవుతుంది. జగన్‌రెడ్డికి గులాంగిరీ చేస్తున్న అధికారులు అందరితో ఎన్నికల సమయాన్ని రాజకీయంగా వాడుకునే జగన్ కుట్రల పట్ల అప్రమత్తంగా లేకపోతే ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడుతుంది. వైసీపీ కుట్రలు అర్థంకాకపోతే ప్రజాకాంక్షలు కడతేరిపోతాయి.

మన్నవ సుబ్బారావు

ఎన్నికల కమిషన్ పరిధిలో పనిచేయాల్సిన అధికారగణం జగన్ సేవలో తరిస్తున్నారు. నిరుపేదలకు ప్రతి నెలా 1వ తేదీనే ఇవ్వాల్సిన పెన్షన్లను అందకుండా చేసి పెన్షన్‌దారులను అనేక రూపాల్లో ఇబ్బందుల పాలుచేసి 33మంది వృద్ధుల ప్రాణాలు తీశారు. ఇవన్నీ ప్రభుత్వ హత్యలుగానే భావిస్తున్నారు. ఇందుకు పూర్తిబాధ్యులైన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డిపై ఎన్నికల సంఘం ఎందుకు చర్యలు తీసుకోలేదు?

## మాటకు మాట



**కుప్పంలో ఓడిపోతానని తెలిసే చంద్రబాబులో తీవ్ర అసహనం: పెద్దిరెడ్డి**



# తెలుగుదేశం పార్టీలోకి ఆగని వలసలు

- నాలుగు మండలాల నుంచి పెద్ద ఎత్తున చేరికలు
- టీడీపీలోకి రావాలనుకున్న వారు ధైర్యంగా రావచ్చు
- మాజీ మంత్రి పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ పిలుపు

రాప్తాడు (చైతన్యరథం): నియోజకవర్గంలో వైసీపీ నుంచి టీడీపీలోకి వలసలు కొనసాగుతున్నాయి. మాజీ మంత్రి పరిటాల సునీత, ధర్మవరం ఇన్‌ఛార్జ్ పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున చేరికలు జరుగుతున్నాయి. తాజాగా రాప్తాడు మండల కేంద్రం, చెన్నే కొత్తపల్లి మండలం [illegible] చెందిన వైసీపీ నాయకులు పెద్ద ఎత్తున టీడీపీలోకి చేరారు. అనంతపురంలోని క్యాంప్ కార్యాలయంలో మాజీ మంత్రి పరిటాల సునీత వీరికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే [illegible] మండలం [illegible], రామగిరి మండలం [illegible] గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు టీడీపీలో చేరారు. [illegible] క్యాంప్ కార్యాలయంలో వీరికి పరిటాల శ్రీరామ్ కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ [illegible] ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి [illegible] [illegible] ఎందుకు వస్తారని ప్రశ్నించారు. [illegible] పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ ఎన్నికల్లోపు ఇంకా వలసలు ఉంటాయన్నారు. గతంలో వైసీపీని గెలిపించి తప్పుచేశామన్న భావనలో ఆ పార్టీ శ్రేణులు ఉన్నాయన్నారు. అందుకే ఈ స్థాయిలో టీడీపీలోకి చేరికలు ఉన్నాయని శ్రీరామ్ అన్నారు. పార్టీలోకి చేరిన వారి వివరాలు ఇలా ఉన్నాయి... [illegible]



# టీడీపీని గెలిపించండి అభివృద్ధికి పాటుపడండి

- మడకశిరలో కూటమి అభ్యర్థి ఎమ్ఎస్ రాజు ఎన్నికల ప్రచారం



మడకశిర (చైతన్యరథం): వచ్చే ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించి రాష్ట్రాభివృద్ధికి పాటు పడాలని ఎన్డీయే కూటమి అభ్యర్థి ఎమ్ఎస్ రాజు పిలుపునిచ్చారు. శుక్రవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా నియోజకవర్గంలోని [illegible] పర్యటించారు. ఈ సందర్భంగా [illegible] వైసీపీకి చెందిన కార్యకర్తలు ఎమ్ఎస్ రాజు సమక్షంలో టీడీపీలో చేరారు. [illegible]

# ఎన్డీయే అభ్యర్థులను గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తాం

- ఇంటింటికీ తిరిగి కమలం గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని ప్రచారం
- మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్



అరకు (చైతన్యరథం): ఎన్డీయే అభ్యర్థులను గెలిపిస్తే అల్లూరిలో అభివృద్ధి చేసి చూపిస్తామని మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షుడు కిడారి శ్రావణ్ కుమార్ ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చారు. [illegible]

# దాడి చేయడమే కాకుండా తిరిగి మాపైనే కేసులు పెడతారా?

- అధికార యంత్రాంగంపై ఈసీకి ఫిర్యాదు చేస్తా!!
- పులివెందుల, కడప రౌడీయిజం తీసుకొచ్చారు!!
- గతంలో నా భార్యపై, ప్రస్తుతం నా కోడలిపై దాడికి పాల్పడ్డారు
- మీడియా సమావేశంలో "పులివర్తి నాని" మండిపాటు



తిరుపతి (చైతన్యరథం): నగరంలో ఆర్వో కార్యాలయం ఎదుట టీడీపీ కార్యకర్తలపై దాడి చేయడమే కాకుండా తిరిగి మాపైనే కేసులు పెట్టడం దుర్మార్గమని చంద్రగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని అన్నారు. [illegible]

చంద్రగిరిని దోచుకుని ఒంగోలుకు పరారయ్యారు

[illegible]

# గిరిజనుల అభివృద్ధి టీడీపీ అజెండా

- టీడీపీ రాష్ట్ర ఎస్టీసెల్ అధ్యక్షులు ఎం.ధారు నాయక్



మాచర్ల (చైతన్యరథం): [illegible]

# కొండ ప్రాంతాల్లో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో సౌకర్యాలు

- కొండలపై ట్యాంకులు నిర్మాణం చేసిన ఏకైక పార్టీ టీడీపీ
- 5వ డివిజన్ ప్రచారంలో తూర్పు నియోజకవర్గ గద్దె రామ్మోహన్



**విజయవాడ తూర్పు (చైతన్యరథం):** వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధించి చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత నగరంలోని కొండ ప్రాంతాల్లో ఎస్సీ సబ్ప్లాన్ నిధులతో కొండలపై సౌకర్యాలు కల్పిస్తామని తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ అన్నారు. శుక్రవారం ఉదయం తూర్పు నియోజకవర్గ పరిధిలోని 5వ డివిజన్ క్రీస్తురాజపురం ఆర్సీఎం చర్చి దగ్గర కొండ ప్రాంతాల్లో గద్దె రామ్మోహన్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా పోటీ చేస్తున్న కేశినేని శివనాథ్‌కు సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాల్సిందిగా ఆయన కోరారు. ఈ సందర్భంగా గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ.. తూర్పు నియోజకవర్గంలో 40 శాతం కొండ ప్రాంతమేనని, పేదలు ఆర్థిక ఇబ్బందుల దృష్ట్యా చాలా మంది కొండ ప్రాంతాలపైనే నివాసాలను ఏర్పాటు చేసుకున్నారని చెప్పారు. అన్న నందమూరి తారక రామారావు, చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రజాధనం వెచ్చించి కొండ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులతో క్రీస్తురాజుపురం ప్రధాన రహదారిని నిర్మాణం చేశామన్నారు. కొండప్రాంతాల్లో తాగునీరు సరఫరా చేయలేని దుస్థితిలో వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఉందన్నారు. గత 25 రోజులుగా ఈ కొండ ప్రాంతాల్లో తాగునీరు సరఫరా కావడం లేదని, అయినా పాలకులకు చీమకుట్టినట్టుగా కూడా లేదన్నారు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత నియోజకవర్గంలోని కొండ ప్రాంతాల్లో ఆధునిక పద్ధతులతో మెట్లు, రెయిలింగ్ నిర్మాణం చేయిస్తామన్నారు. ఎలుకలు, పందికొక్కులు ధ్వంసం చేయకుండా, ప్రజలు నడిచేటప్పుడు జారిపడకుండా ఉండేలా ఆధునిక పద్ధతులను అనుసరించి నిర్మాణం చేయడం జరుగుతుందన్నారు. కొండ ప్రాంతాల్లో వాటర్ ట్యాంకులు నిర్మాణం చేసిన ఏకైక పార్టీ దేశంలోనే తెలుగుదేశమేనని చెప్పారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ ఐదు సంవత్సరాల్లో చుక్కనీరు అదనంగా సరఫరా చేద్దామన్న ఆలోచన కూడా చేయలేదన్నారు. కొండ ప్రాంతాల్లో రెయిలింగ్ ఏర్పాటు చేయమని చంద్రబాబునాయుడు నిధులు కూడా మంజూరు చేశారన్నారు. ఆ నిధులను ఏమి చేశారనేది కూడా వైఎస్సార్సీపీ పాలకులు చెప్పడం లేదన్నారు. వచ్చే ఎన్నికల్లో గెలిచిన తర్వాత టీడీపీ ప్రభుత్వంలో కొండ ప్రాంతాల్లో రెయిలింగ్ ఏర్పాటు, అధునిక పద్ధతుల్లో మెట్లు నిర్మాణం చేయించడం, ఎస్సీ సబ్ నిధులతో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను సద్వినియోగం చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని, ఎస్సీ, ఎస్టీ ప్లనన్ను దుర్వినియోగం చేసిన ముఖ్యమంత్రి జగన్ అని అన్నారు. సమాజ పరిరక్షణ కోసం ప్రజలందరూ సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా నన్ను, ఎంపీగా కేశినేని శివనాథ్(చిన్ని)లను అత్యధిక మెజార్టీతో గెలిపించాల్సిందిగా నియోజకవర్గ ఓటర్లను గద్దె రామ్మోహన్ కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు నందిపాటి దేవానంద్, జనసేన నాయకులు అల్లిబిల్లి రామకృష్ణ, పాలవలస కోటేశ్వరరావు, దోమకొండ రవి, కోడూరు సుబ్రమణ్యం, దుట్టం దుర్గాప్రసాద్, పి.శివ, గుడిపాటి కెనడీ, రాచమల్ల అంజనేయులు, టి. రామకృష్ణ, రాజేష్ తదితరులు ఉన్నారు.

# యర్రగొండపాలెంలో టీడీపీలోకి కొనసాగుతున్న వలసలు

**- వైసీపీని వీడి టీడీపీ చేరిన 40 కుటుంబాలు**

యర్రగొండపాలెం (చైతన్యరథం): టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని యర్రగొండపాలెం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్‌బాబు అన్నారు. శుక్రవారం యర్రగొండపాలెం మండలం చెన్నరాయునిపల్లి గ్రామంలో 15 కుటుంబాలు, గంజివారిపల్లి పంచాయతీ గాంధీనగర్, శాంతి నగర్, బాయి పెంట గ్రామాలకు చెందిన 25 కుటుంబాలు టీడీపీలో చేరారు.

పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ఎరిక్షన్‌బాబు సమక్షంలో టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... టీడీపీతోనే బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి సాధ్యమని, వైసీపీ పాలనలో అన్ని వర్గాలు దెబ్బతిన్నాయని అన్నారు. గడిచిన ఐదేళ్ళ వైసీపీ పాలనలో అవినీతి, అరాచకాలు పెచ్చుమీరాయన్నారు. వైసీపీ పాలనలో నియోజవర్గంలో జరిగిన అభివృద్ధి శూన్యమని, ఒక్క అవకాశం ఇవ్వండి నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని ఎరిక్షన్ బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# వైసీపీ పాలనలో విద్యా వ్యవస్థను నాశనం

- విద్యార్థులకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మోసం చేసిన జగన్
- చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే విద్యార్థులకు బంగారు భవిష్యత్తు
- రాష్ట్ర బ్రాహ్మణ సొసైటీ మాజీ చైర్మన్ ఎంబీ.ఎస్ శర్మ



ఏలూరు (చైతన్యరథం): గత ఎన్నికల్లో విద్యార్థులకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా సీఎం జగన్ ఐదేళ్లలో విద్యావ్యవస్థను నాశనం చేశారని ఏలూరు పార్లమెంట్ టీడీపీ బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్, రాష్ట్ర బ్రాహ్మణ సొసైటీ మాజీ చైర్మన్ దా.ఎంబీ.ఎస్ శర్మ మండిపడ్డారు. శుక్రవారం నాడు ఆయన ఏలూరులోని తన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...... వైసీపీ పాలనలో విద్యా రంగం నాశనమైందని ప్రభుత్వ అసమర్థతో విద్యా ప్రమాణాలు పడిపోయాయి. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా జగన్ విద్యార్థులను మోసం చేశారు. ఎన్నికల ముందు ఇంట్లో ఎంతమంది పిల్లలున్నా అమ్మఒడి ఇస్తానని చెప్పిన జగన్ అధికారంలోకి వచ్చి మాట తప్పి ఒక్క విద్యార్థికే అమ్మఒడి ఇస్తున్నారు. రాష్ట్రంలో 84 లక్షల మంది విద్యార్థులుంటే, కేవలం 44 లక్షల మందికే అమ్మఒడి ఇస్తున్నారు. 5 ఏళ్లు ఇస్తానని హామీనిచ్చి ఒక ఏడాది ఎగ్గొట్టారు. చంద్రబాబు నాయుడు ఏటా 16 లక్షల మంది విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ అందిస్తే, దాన్ని వైసీపీ ప్రభుత్వం 9.86లక్షల మందికి..కుదించటం సిగ్గుచేటు. వసతి దీవెన కింద ఒక్కో విద్యార్థికి ఏటా రూ.20వేలు ఇస్తానని హామీనిచ్చిన జగన్ ఏ ఒక్క ఏడాది రూ.10వేలకు మించి ఇవ్వలేదు. 5 ఏళ్లల్లో 10 విడతలు ఇవ్వాల్సింది కేవలం 4 విడతలతో సరిపెట్టారు. నిబంధనలతో 11 లక్షల నుంచి 9 లక్షలకు తగ్గించి విద్యార్థులను మోసం చేశారు. నాడు-నేడు పేరుతో పాఠశాలలకు రంగులు వేసి కమీషన్లు దండుకున్నారు. విద్యా కానుక కింద విద్యార్థులకు పుస్తకాలు, స్కూల్ డ్రస్ లు, బూట్లకు కేంద్రం 40 శాతం నిధులు ఇస్తుంది. ఏటా దాదాపు 30 శాతం కిట్లను పంచడం లేదు. టీడీపీ ప్రభుత్వ హయాంలో తక్కువ ఖర్చుతో 7,500 పాఠశాలల్లో ఫైబర్ గ్రిడ్ ఏర్పాటు చేసి విద్యార్థులకు డిజిటల్ విధానంలో పాఠాలు బోధించటం జరిగింది. కానీ విద్యార్థులకు ట్యాబుల పేరుతో దాదాపు రూ.1200 కోట్లు జగన్ రెడ్డి దోచుకున్నారు. టీడీపీ ప్రభుత్వం 5 ఏళ్లల్లో 4,923 మంది పేద విద్యార్థులను విదేశీ విద్యకు పంపిస్తే నేడు వైసీపీ పాలనలో కేవలం 115 మంది మాత్రమే విదేశాలకు వెళ్లారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం రద్దు చేసి విద్యార్థుల పొట్ట కొట్టిన దుర్మార్గుడు జగన్ అంటూ ఎంబీ.ఎస్ శర్మ మండిపడ్డారు. విద్యార్థులను మోసం చేసిన జగన్ రెడ్డికి ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పేందుకు విద్యార్థులు, తల్లితండ్రులు అంతా సిద్ధంగా ఉన్నారని శర్మ అన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే విద్యాప్రమాణాలు మెరుగుపడి విద్యార్థుల కు బంగారు భవిష్యత్తు ఉంటుందని ఎంబీ.ఎస్ శర్మ అన్నారు.

# అవినీతి వైసీపీని గద్దె దించాలి

**- పరిశ్రమలు లేవు... రోడ్లు లేవు - ప్రజాగళం ఎన్నికల పర్యటనలో ఎమ్మెల్యే వేగుళ్ళ**



**మండపేట (చైతన్యరథం):** రాష్ట్రంలో అవినీతి రాజ్యమేలుతుందని, వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, ఐదేళ్లలో మన రాష్ట్రం 20 ఏళ్లు వెనక్కి వెళ్లిందని, కొత్తగా పరిశ్రమలు రాక, రోడ్లు వెయ్యకపోతే అభివృద్ధి ఎలా జరుగుతుందని శాసన సభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. ప్రజాగళం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈరోజున రాయవరం మండలం, చెల్లూరు గ్రామంలో ఆయన పర్యటించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే వేగుళ్ళ మాట్లాడుతూ.. ఈ ఐదేళ్ల వైసీపీ పాలనలో ల్యాండ్, శాండ్, లిక్కర్ మాఫియా ద్వారా కోట్లు దోచుకున్నారని దుయ్యబట్టారు.

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రాగానే స్కామ్ చేసి దోచుకున్న వాళ్లంతా జైలుకు వెళ్లడం ఖాయమన్నారు. కూటమి విజయంతో ఏపీని అభివృద్ధి చేసుకోవచ్చునన్నారు. చంద్రబాబు సీఎం అయితే రాష్ట్రం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుందని తద్వారా నిరుద్యోగ సమస్య పరిష్కారం కావడమే కాకుండా ప్రజల జీవన సరళి ఎంతో మెరుగవుతుందని పేర్కొన్నారు. కేంద్రంలో నరేంద్రమోడీ, రాష్ట్రంలో పవన్ కళ్యాణ్, చంద్రబాబు లాంటి విజనరీ లీడర్ షిప్ మన రాష్ట్రానికి అవసరమన్నారు. జనసేన, బీజేపీ, టీడీపీ కూటమి గెలుపు తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే గా తనను, ఎంపీ గా గంటి హరీష్ మాధూర్‌ను సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన, బీజేపీ, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజల అండా దండా కూటమికే

- విద్య, ఉద్యోగ, ఉపాధి కల్పనతో అభివృద్ధికి శ్రీకారం
- పేదల జీవితాల్లో వెలుగులు కూటమితోనే సాధ్యమని వర్ల కుమార్ హామీ



**పామర్రు (చైతన్యరథం):** విభజన కష్టాలు, ఆర్థిక లోటును ఎదురొడ్డి చంద్రబాబు హయాంలో రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో పరుగులు పెట్టిస్తే.. జగన్ రెడ్డి వచ్చాక రాష్ట్రాన్ని రివర్స్ గేర్‌లో విధ్వంసం వైపు పరుగులు పెట్టించాడని ఎన్డీఏ కూటమి పామర్రు అభ్యర్థి వర్ల కుమార్ రాజా ధ్వజమెత్తారు. ఈ మేరకు అరువుపూడి, పాలంకిపాడు గ్రామాల్లో ఎన్డీఏ పార్లమెంటు అభ్యర్థి బల్లశౌరి బాలశౌరి, జిల్లా గ్రంథాలయ పరిషత్ మాజీ చైర్మన్ కృష్ణయ్యతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పామర్రులో ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా నా గెలుపు ఎప్పుడో ఫిక్స్ అయిపోయింది. ఇప్పుడు మా టార్గెట్ గెలుపు కాదు.. ఎంత మెజార్టీ సాధిస్తున్నాం. కైలే అనిల్ కుమార్ ని ఎంత బలంతో తరిమికొడుతున్నామనే అంశంపైనే దృష్టి పెట్టినట్లు తెలిపారు. రాష్ట్రంలో బటన్ నొక్కుడు పేరుతో బుర్రలేని పాలన తప్పితే.. బూతద్దం పెట్టి వెతికినా అభివృద్ధి మచ్చుకైనా కనిపించడం లేదన్నారు. ఐదేళ్ల జగన్ రెడ్డి పాలనంతా దోచుకోవడం, దాచుకోవడమే. ఇక్కడ కైలే అనిల్ దోపిడీకి ఇసుక, మట్టి బలైపోయాయి. భూములు కబ్జాల్లో కొట్టుకుపోయాయి. గ్రామాల్లో కనీస మౌలిక సదుపాయాలు కూడా కల్పించలేని కైలేకి ఓటు అడిగే హక్కుందా అని ప్రశ్నించారు. మద్య నిషేధం చేశాకే ఓటు అడుగుతానని జగన్ రెడ్డి చెప్పి మాట తప్పాడు. ఇప్పుడు ఓటు అడగడానికి సిగ్గుందా అని ప్రశ్నించారు. గ్రామాల్లో తాగునీరు, సాగునీరు ఇవ్వలేకపోయినా.. గ్రామ గ్రామానా మద్యం ఏరులై పారిస్తున్నారు. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వస్తేనే ప్రజలకు మెరుగైన పాలన, అభివృద్ధి సాకారమవుతుందన్నారు. చంద్రబాబు అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్లుగా భావించి రాష్ట్రాన్ని ముందుకు నడిపించారని, జగన్ రెడ్డి మాత్రం మొత్తాన్ని నాశనం చేశాడన్నారు. పరిశ్రమ వస్తే ఉద్యోగాలొస్తాయి. ఉపాధి కలుగుతుంది. అంతేగానీ బటన్ నొక్కి సాధించే దేంటని ప్రశ్నించారు. బటన్ నొక్కుడు పేరుతో ప్రజల జీవితాలను తొక్కిన జగన్ రెడ్డిని, కైలే అనిల్‌ని శంకరగిరి మాణ్యాలు పట్టించే వరకు ప్రజలు వెనక్కి తగ్గొద్దని వర్ల కుమార్ రాజా పిలుపునిచ్చారు. అనంతరం క్రోసూరు లో తెలుగుదేశం పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను గాలికొదిలేసిన వైసీపీ

**- మండిపడ్డ టీడీపీ అభ్యర్థి గళ్ళ మాధవి**

**గుంటూరు (చైతన్యరథం):** ప్రజా సమస్యలను వైసీపీ ప్రభుత్వం పూర్తిగా గాలికొదిలేసిందని కూటమి అభ్యర్థి గళ్ళ మాధవి ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం స్థానిక కార్పొరేటర్ ఈరంటి వర ప్రసాద్‌తో కలిసి ఎన్నికల ప్రచారంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా 35వ డివిజన్‌లోని పలు అపార్ట్మెంట్ వాసులను కలిసి మాధవి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో ఆ పార్టీ నాయకులు ప్రజలను గాలికొదిలేశారని, దోచుకోవడమే లక్ష్యంగా పరిపాలన సాగించారని మండిపడ్డారు. నగరంలో అభివృద్ధి కార్యక్రమాలను ఏమాత్రం పట్టించుకోలేదని, ఫలితంగా రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ అధ్వాన్నంగా మారాయన్నారు. మరో 40 రోజుల్లో ప్రజా ప్రభుత్వమైన కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని ప్రజా సమస్యలను పూర్తిగా పరిష్కరిస్తామన్నారు. ప్రజల తాగునీటి కోసం ప్రత్యేకంగా కార్యాచరణ రూపొందించి తాగునీటి సమస్యలు లేకుండా చేస్తామన్నారు. వచ్చే ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని గళ్ళా మాధవి కోరారు. ఈ కార్యక్రమంలో పెండ్యాల నర్సయ్య, జన సేన జెట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.



## జగన్‌రెడ్డిని సాగనంపే బాధ్యత గ్రామీణ మహిళలదే!

**– పొగాకు గ్రేడింగ్ పాయింట్లలో మహిళల సమస్యలు తెలుసుకున్న ప్రత్తిపాటి**

**చిలకలూరిపేట (చైతన్యరథం):** అయిదేళ్ళగా అన్ని విధాలుగా ప్రజల్ని మోసం చేసిన జగనరెడ్డిని, అతడి ప్రభుత్వాన్ని సాగనంపే బాధ్యత గ్రామీణ మహిళలదేనని మాజీమంత్రి, చిలకలూరిపేట కూటమి అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు వ్యాఖ్యానించారు. నాసిరకం మద్యంతో 30వేల ఆడపడుల తాళిబొట్లు తెంచిన రాక్షస పాలనలో అత్యంత ప్రభావితమైనది మహిళలే అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అయిదేళ్లలో 3.14 లక్షల కోట్ల రూపాయల ప్రజల కష్టార్జితాన్ని జలగలా పీల్చేసిన జగన్ మళ్లీ వస్తే జరిగే అనర్థాలు ఎవరి ఊహకు కూడా అందవని ఆయన హెచ్చరించారు. శుక్రవారం చిలకలూరిపేట పట్టణం, గణపవరం, పసుమర్రులో మండలనేని సుబ్బారావు ఆధ్వర్యంలో పొగాకు గ్రేడింగ్ పాయింట్లను ప్రత్తిపాటి సందర్శించారు. వాటిల్లో పనిచేస్తున్న మహిళలతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. వైసీపీ ప్రభుత్వంలో మహిళలపై దుర్మార్గాలు, వారికి జరిగిన అన్యాయాలను వివరించారు. మరీముఖ్యంగా అయిదేళ్లుగా జగన్ ప్రభుత్వం అనుసరిస్తోన్న మద్యం విధానం మహిళలకు ఎంత చేటు చేసిందో, వారి జీవితాల్ని ఎంత దుర్భరంగా మార్చిందో గుర్తుంచుకోవా లని సూచించారు. అనంతరం ప్రతివిద్యార్థికి ఏటా రూ. 15వేలు, 18ఏళ్లు నిండిన ప్రతిమహిళకు నెలకు రూ. 1500, ఆడవారికి ఉచిత బస్సు ప్రయాణం, ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు, పేదలక 3 సెంట్ల స్థలాల్లో ఇళ్లకు సంబంధించి తెలుగుదేశం పార్టీ తరఫున అందించబోతున్న పథకాల గురించి వారందరికీ తెలియజేశారు. మొత్తంగా తెలుగుదేశం పార్టీ



అందిస్తోన్న సూపర్ సిక్స్ పథకాలతో వారికి ఏవిధంగా మేలు జరుగుతుందో అవగాహన కల్పించి కరపత్రాలు పంపిణీ చేశారు. ఇదే సందర్భంగా గత ఎన్నికల్లో ఒక్క ఛాన్స్ అంటూ చిలకలూరిపేట కు వచ్చి.. ఐదేళ్లలో మంత్రి రజిని అవినీతి, దోపిడీ, ఎన్నికల ముందు ఏవిధంగా పారిపోయిందో వివరించారు. ఇప్పుడు అదే తరహాలో కొత్తగా గుంటూరు నుంచి వచ్చి మోసపూరిత మాటలు చెబుతున్న వారి పట్ల కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన సమన్వయకర్త తోట రాజా రమేష్, బీజేపీ కన్వీనర్ జయరామిరెడ్డి, మండలనేని చరణ్ తేజ, పొగాకు అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## వైసీపీ పాలనలో రాష్ట్రం విధ్వంసం : కొమ్మాలపాటి శ్రీధర్

**వినుకొండ (చైతన్యరథం):** అరాచక పాలన అంతం – కూటమి పంతం పేరుతో ఎన్డీయే చార్జ్ షీట్ పుస్తకాన్ని కొమ్మాలపాటి శ్రీధర్ ఆవిష్కరించారు. పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు శుక్రవారం జిల్లా పార్టీ అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ విలేకరుల సమావేశం నిర్వహించారు. అనంతరం కొమ్మాలపాటి శ్రీధర్ మాట్లాడుతూ .. సీఎం జగన్ మాటలు వింటుంటే గత ఇదేళ్ళ క్రితం ఏ అబద్దాలు అయితే చెప్పాడో ఇప్పుడు మళ్ళీ అవే అబద్దాలు చెబుతున్నారని, ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రజల మధ్యకు ఏ మొఖం పెట్టుకుని వెళుతున్నాడో అర్థం కావడం లేదని అన్నారు.

ఇచ్చిన ప్రతి మాటని తూచా తప్పకుండా మరచిపోయిన వ్యక్తి జగన్ రెడ్డి అని, జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో ఉన్న ప్రతి వర్గాన్ని మోసం చేశాడని, మద్యంలో లక్ష కోట్ల రూపాయలు ఎటు పోయాయో కూడా లెక్కలు తెలియదని, పేద ప్రజలను అభివృద్ధికి దూరం చేసిన ఏకైక వ్యక్తి జగన్ మాత్రమేనని అన్నారు. ధరలు, పన్నులు, చార్జీలు, అప్పుల బాదుడుతో ఒక్కో కుటుంబం పై రూ.10 లక్షల భారం మోపారని ల్యాండ్, శాండ్, మైన్, గంజాయి, డ్రగ్స్, ఎర్రచందనం, రేషన్ బియ్యంలలో రూ.8 లక్షల కోట్లు కొట్టేశారని, విషపూరిత మద్యం పోసి 35 లక్షల మంది ఆరోగ్యాలు పాడుచేసి 30 వేల మహిళల మాంగల్యాలను మంట గలిపారని, పది సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి రూ.75 వేల కోట్ల భారాలు ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో భారాలను రాష్ట్ర ప్రజల పై మోపారని ఆవేదన వ్యక్తం చేశారు..

2.3 లక్షల ఉద్యోగాలు భర్తీ చేసి, మద్య నిషేధం చేశాకే ఓట్లు అడుగుతానన్న జగన్ రెడ్డి పాదయాత్ర, మ్యానిఫెస్టో లో 730 హామీలిచ్చి అందులో 80 శాతం కూడా అమలు చేయకపోగా, 99 శాతం హామీలను అమలు చేశానని పదేపదే అబద్దాలు చెబుతూ



ప్రజల్ని మోసం చేస్తున్నారని, అటువంటి మోసపు ప్రచారాలను ఇప్పుడు ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని జగన్ తెలుసుకోవాలన్నారు.వైసీపీ నేతలకు టీడీపీ నేతలకు ప్రజలు బేరీజు వేసుకోవాలని, పల్నాడు జిల్లాలో ఎందరో విద్యావంతులు ఉన్నారని, ప్రజలు మార్పు నీ కోరుకుంటున్నారన్నారు. జగన్ మారణకాండకి అడ్డు అదుపు లేకుండా పోయిందని, ఎన్డీయే కూటమి అభ్యర్థుల కి మద్దతు ఇచ్చి వైసీపీని చిత్తు చిత్తుగా ఓడించాలని కోరారు.

గ్రంథాలయ సంస్థ చైర్మన్ మరియు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాసరి రాజా మాస్టర్ మాట్లాడుతూ .. రాబోయే ఎన్నికల్లో వైసీపీ నేతలకు తరిమికొట్టాలని, చంద్రబాబు పాలన గతంలో అభివృద్ధికి చిరునామాగా మారిందని, ఏపీ లో చదువుకున్న వాళ్ళు విదేశాలకు వలసలు పోతున్నారని, ప్రశ్నిస్తే వెంటనే వాళ్ల పై తప్పుడు కేసులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి కొట్టా కిరణ్, రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి గొట్టిపాటి జనార్ధన్ బాబు, మైనారిటీ నాయకులు కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపల్లిలో వర్మ ఎన్నికల ప్రచారం

**- గాజు గ్లాసు గుర్తుకే ఓటు వేసి, పవన్ కళ్యాణ్‌ను గెలిపించాలి**

**పిఠాపురం (చైతన్యరథం):** మాజీ ఎమ్మెల్యే వర్మ అధ్యక్షతన పిఠాపురం మండలం మాధాపురం, కొత్తపల్లి మండలం ఉప్పాడ పంచాయితీ నాయకర్ కాలనీలో ఎన్నికలు ప్రచారం నిర్వహించి డోర్ టూ డోర్ వెళ్ళి కరపత్రాలు పంచుతూ, రెండు ఓట్లు కూడా గాజు గ్లాసు గుర్తుకు వేసి పవన్ కళ్యాణ్‌ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా వర్మ మాట్లాడుతూ.. ఈ నాయకర్ కాలనీలో సి.సి.రోడ్లు పూర్తిగా అభివృద్ధి చేయడం జరిగింది. ప్రతీ ఇంటికి కూడా మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టామని, అదే విధంగా మత్స్యకారులకు సబ్సిడీపై రావాల్సిన వలలు, బోట్లు, ఆయిల్ ఇంజిన్‌లు మరియు ఆయిల్ కార్డులు ఇచ్చి అన్ని విధాలుగా వారికీ అండగా ఉన్నామని ఆయన తెలిపారు. రాబోయే కాలంలో 50 ఏళ్ళకే 4వేలు పెన్షన్ అందజేయడం జరుగుతుందని, తెలుగుదేశం పార్టీ బి.సి.ల పార్టీయని తెలిపారు. టిడిపి-జనసేన-బిజెపి కూటమి(ఎన్డీయే) లో పవన్ కళ్యాణ్ ని మత్స్యకారులందరూ సపోర్ట్ చేసి గెలిపించాలని కోరారు. ప్రభుత్వం అధికారంలోకి రాగానే తీర ప్రాంతం సముద్రకోతకు గురికాకుండా జియో ట్యూబ్ (సముద్ర గట్టు) ఏర్పాటు, నత్త నడకన సాగుతున్న హార్బర్ పూర్తీ చేస్తామని, వేట సమయంలో ప్రమాదాలకు గురైన మత్స్యకారులను ఆదుకోవడం, మొగలో దెబ్బతిన్న బోట్లు, వలలు ప్రభుత్వం నుండి ఇప్పించడం జరుగుతుందని వర్మ ఈ సందర్భంగా తెలియజేసారు.



## శాండ్... ల్యాండ్... వైన్... మైన్ అన్ని రంగాలను జగన్ దోచేశారు

- రాష్ట్రాన్ని కాపాడేది కేవలం కూటమి మాత్రమే
- అధికారంలో వచ్చిన తరువాత ఉచిత ఇసుక పాలసీ విధానం అమలు
- 38వ డివిజన్ ఎన్నికల ప్రచారంలో ఆదిరెడ్డి శ్రీనివాస్

**రాజమహేంద్రవరం (చైతన్యరథం):** శాండ్... ల్యాండ్... వైన్... మైన్ ఇలా అన్ని రంగాల్లో ముఖ్యమంత్రి జగన్ తన కిలాడి తనాన్ని చూపించాడని రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గ టీడీపీ,జనసేన, బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. స్థానిక 38వ డివిజన్‌లో బీసీ సెల్ అధ్యక్షులు బుడ్డిగ రవి, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బుడ్డిగ గోపాలకృష్ణ ఆధ్వర్యంలో టీడీపీ నగర అధ్యక్షులు రెడ్డి మణేశ్వరరావు పర్యవేక్షణలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్ తదితరులతో కలిసి డివిజన్‌లోని ఇంటింటికీ వెళ్లి సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి ఎమ్మెల్యేగా తనను, కమలం గుర్తుపై ఓట్లు వేసి దగ్గుబాటి పురంధేశ్వరిని ఎంపీగా గెలుపించాలని ఆదిరెడ్డి శ్రీనివాస్ కోరారు. కాగా ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఆదిరెడ్డి శ్రీనివాస్ సదరు డివిజన్‌లో ప్రజలను కలుసుకుని సమస్యలు తెలుసుకోవడంతో పాటు ఆ ప్రాంతంలో జరుగుతున్న



నిర్మాణాల వద్దకు వెళ్లి కూలీలు, మేస్త్రులు, భవన యజమానులను కలుసుకుని ఇసుక గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో ఇసుక మాఫియా చెలరేగిపోయిందని ఆరోపించారు. ఇసుక లేకపోవడం వల్ల భవన నిర్మాణ కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల ఆత్మహత్యల్ని ప్రభుత్వం ఎగతాళి చేసిందని, కాలంచెల్లి చనిపోయారని హేళనగా మాట్లాడడం దురదృష్టకరమన్నారు. కూలీలు పనులు లేక ఆత్మహత్యలు చేసుకుంటే కనీసం సాయం చేయడానికి కూడా ముందుకు రావడంలేదని మండిపడ్డారు. జగన్ ప్రభుత్వానికి మానవత్వం లేదన్నారు. ఇసుక కొరతతో జరిగిన ఆత్మహత్యలన్నీ ప్రభుత్వ హత్యలేనని ధ్వజమెత్తారు. వర్షాలు కురవడం, నదులు ఉధృతంగా ప్రవహించడంతో ఇసుక తీయలేకపోతున్నామని జగన్ ప్రభుత్వం తప్పించుకునే ప్రయత్నం చేసిందని మండిపడ్డారు. తెలంగాణ, తమిళనాడుతో పాటు ఇతర రాష్ట్రాల్లో వర్షాలు కురుస్తున్నా అక్కడ లభించిన ఇసుక ఏపీలో ఎందుకు లభించలేదని నిలదీశారు. పక్క రాష్ట్రాలకు ఇసుక తరలించేసి కావాలనే వైసీపీ ప్రభుత్వం కృత్రిమ ఇసుక కొరత సృష్టించిందని మండిపడ్డారు. ఆయా ప్రాంతాల్లో లభించే ఇసుకను ప్రజలు తరలించుకునేందుకు ప్రభుత్వం బోడిపెత్తనం ఏంటని నిలదీశారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఏ ప్రభుత్వ అందించదని తక్కువ ధరకు ఇసుక ఇవ్వడం జరిగింది, అలాగే ఉచిత ఇసుక పాలసీని ప్రకటించిన ఘతన చంద్రబాబు నాయుడికే దక్కుతుందన్నారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత గతంలో టీడీపీ హయాంలోని పాత ఇసుక విధానాన్నే కొనసాగించడం జరుగుతుందన్నారు. ఉచితంగా ఇసుకను తరలించేలా చర్యలు చేపడుతుందన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో దేవిన సోమశేఖర్, చిట్టాబత్తిన గాంధీ, నిమిషకవి వెంకటేష్, రమణమూర్తి, వీరబాబు, ప్రసాద్, ఎస్‌కె భాను, భాస్కరమ్మ, చంటి, వరలక్ష్మి, అమ్మాజీ, సింహా గణేష్, వై సూర్యచంద్రరావు అధిక సంఖ్యలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.





# బిజేపీ రాష్ట్రాలతో సహా ఏ రాష్ట్రమూ లాండ్ టైట్లింగ్ చట్టం చేయలేదు



**మరి ఆ చట్టం చేయడానికి జగన్ రెడ్డి ఎందుకు తొందర పడ్డాడు?**

**ప్రజల భూములు కబ్జాకే లాండ్ టైట్లింగ్ చట్టం తెచ్చింది నిజం**

**మన ఆస్తులకు మనం యజమానులుగా ఉండాలంటే జగన్‌ని ఓడించాలి**

**మన భూములకు రక్షణ ఉండాలంటే చంద్రన్నను తిరిగి సి.ఎం. చేసుకోవాలి**

**సైకిల్, గ్లాస్, కమలం గుర్తుల జటన్ నొక్కి కూటమి అభ్యర్థుల్ని గెలిపించుకోవాలి**

రాష్ట్రంలో లాండ్ టైట్లింగ్ చట్టం 2023 అక్టోబరు 31 నుంచే అమలులోకి వచ్చినట్టు, ప్రభుత్వం జీవోనెం : 512 ను తెచ్చింది. ఏపీ ల్యాండ్ అథారిటీని ఏర్పాటు చేసి దానికి చైర్ పర్సన్, కమిషనర్, సభ్యులను నియమిస్తూ 2023 డిసెంబర్ 29న ఉత్తుర్వులిచ్చారు. ఈ భూభక్ష చట్టంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చింది. ఎన్నికల్లో ప్రజల్ని మోసం చేయడానికి ఈ చట్టానికి ఇంకా మార్గదర్శకాలు ఇవ్వలేదంటా నాటకాలాడుతున్నారు. దేశంలో ఏరాష్ట్రం చట్టం చేయకముందే ఇక్కడే చట్టం ఎందుకు చేశారో జగన్ సమాధానం చెప్పాలి?

లాండ్, శాండ్, వైన్, మైన్, గంజా, డ్రగ్స్, ఎర్రచందనం, రేషన్ బియ్యం కొల్లగొట్టడం ద్వారా రూ. 8లక్షల కోట్లు స్వాహా చేశారు. ఈ పాపపు సొమ్మును భూముల్లోకి తరలించడానికి సివిల్ కోర్టులు అడ్డంకిగా వున్నవి. కోర్టుల రక్షణను తొలగించడానికే రెవిన్యూ అధికారులకు సివిల్ కోర్టుల అధికారాల్ని కట్టబెడుతూ లాండ్ టైట్లింగ్ చట్టం తెచ్చారు. జగన్ రెడ్డి బినామి ఇండో సోల్ కంపెనీకి ఒక్క రామాయపట్నం పరిసరాల్లోనే 8,500 ఎకరాల రైతుల భూముల్ని కారు చౌకగా కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఇలా రాష్ట్ర వ్యాప్తంగా జగన్ భూ మాఫియా లక్షలాది ఎకరాలు కబ్జా చేయడానికే తొందర తొందరగా ఈ చట్టం చేశారు. జగన్‌కి ఓటు వేయడమంటే రైతులు భూ హక్కుల్ని, పౌరుల ఆస్తి హక్కులపై అధికారాల్ని జగన్‌కి కట్టబెట్టడమే అవుతుంది. జగన్‌ను ఓడిస్తేనే మన ఆస్తులకు రక్షణ ఉంటుంది.

ఈ చట్టంలోని సెక్షన్-5లో టైటిల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (టిఆర్వో) నియామకం గురించి వుంది. "ఏ వ్యక్తినైనా, వ్యక్తులనైనా టీ ఆర్వోగా నియమించవచ్చని అందులో ఉంది. టిఆర్వోలుగా జగన్ ముఠా నచ్చిన వాళ్ళను నియమిస్తారు. ల్యాండ్ టైటిల్ రిజిస్టర్‌లో అసలు యజమానుల పేర్ల బదులు వైకాపా వారు చెప్పిన పేర్లు వ్రాయించుకొని భూ కబ్జాలకు పాల్పడుతారు. ఏదైనా ఆస్తి తమదేనంటూ ఎవరైనా తప్పుడు క్లెయిమ్ దాఖలు చేస్తే ఆ ఆస్తి వివాదంలో వున్నట్టు "డిస్ప్యూట్ రిజిస్టర్"లో టిఆర్వో నమోదు చేస్తారు. దీనిపై నిజమైన యజమాని సివిల్ కోర్టులకు వెళ్ళేందుకు అవకాశం లేకుండా ఈ చట్టం నిరోదిస్తుంది. ఇలా అనేక ప్రమాదకర సెక్షన్లు ఈ చట్టంలో చేర్చారు. దీని ద్వారా లక్షలాది ఎకరాలు కబ్బా చేయడానికి లేదా కారు చౌకగా కొట్టెయ్యడానికీ ఆగమేగాల మీద ఈ భూభక్ష చట్టం చేశారు.

## జగన్‌ను ఓడిద్దాం - మన భూ హక్కులు కాపాడుకొందాం